

యుద్ధంవల్ల అనేక టూత్ పేస్టుల నాణ్యము మారినది. అయితే "కోప్రాన్" & "టెండర్ గం" టూత్ పేస్టుల గొప్ప నాణ్యము యింకను నిలిచియున్నది.
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు:
ఓరియంటల్ - మర్కంటైల్ ఏజన్సీ, ఆర్మీనియన్ స్ట్రీట్, మదరాసు.

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

316197

Founder ; K. NAGESWARA ROW

VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 3-4-1945 No, 2

"భారతదేశం సర్వస్వతంత్రం అని ప్రకటించాలి"

వేవెల్‌కు సర్ సప్రూ కేబిల్

ప్రతిష్టంభనా పరిష్కారానికి సమాధానకమిటీవారి సూచన

కేంద్రంలో జాతీయప్రభుత్వస్థాపనకు పథకం

ఢిల్లీ, ఏప్రెలు 1: సర్ తేజబహాదూరు సప్రూగారి సమాధాన కమిటీవారు కేంద్రములో జాతీయప్రభుత్వ మేర్పడవలెననియు, రాష్ట్రములందు సంపూర్ణస్వాతంత్ర్యాధికారములను తిరిగి యిచ్చవలెననియు కోరుచు ప్రస్తుతం లండనులోనున్న వేవెలుప్రభువుకు యీ క్రిందిరీతిగా తంతివార్తను పంపిరి.

కమిటీ పంపిన తంతివార్త

సమాధానకమిటీవారు సదరు కమిటీకి అధ్యక్షులవైన నన్ను పదరు కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించిన యీ క్రిందితీర్మానమును తమకు నివేదించవలసిందిగా కోరిరి.

భారతదేశములోని పరిస్థితులను బట్టియు అందులో ముఖ్యంగా ప్రజల ఆర్థిక దురవస్థలను బట్టియు, అతివేగంగా మారిపోవుచున్న అంతర్జాతీయ పరిస్థితులను బట్టియు, ఇకముందు జరుగనున్న అంతర్జాతీయ మహాసభలందును, అంతర్జాతీయ శాంతి సమాలోచన సభలయందును భారతదేశమునకు సహజసిద్ధమైన హక్కు స్వాతంత్ర్యంపట్ల భారతజాతి తనకిష్టమైన ప్రతినిధులను పంపవలసి యున్నందువల్లను, అందుకొరకై యీ క్రింది ఏర్పాట్లు చేయబూనుకొనవలెనని:—

(1) రాజకీయ ఖైదీలందరును కేవలం న్యాయంగా వెంటనే విడుదల చేయబడవలెను.

(2) రాజుగారొక బహిరంగమైన ప్రకటన చేయుటద్వారా, భారతదేశం స్వతంత్రరాజ్యమని ప్రకటన చేయవలెను. బ్రిటిషు సామ్రాజ్యంలోని యితర అధినివేశ రాజ్యములకు తిరుగువకాని హోదా భారతదేశమున కుండవలెను. కాని కొత్త రాజ్యాంగ చట్టము మొకటి అమలులోనికి వచ్చేవరకు, ప్రస్తుతము అమలులోనున్న 1935 సం॥ రాజ్యాంగచట్టము ననుసరించియే అత్యావసరమైన కనీసపు మార్పులతో పరిపాలన సాగించుచుండవలెను.

(3) (ఏ) సెక్షను 93 ప్రకారముగా కొన్ని రాష్ట్రములలో గవర్నరులే సర్వాధికారములను వహించియున్నారు అట్టి రాష్ట్రములలో సదరు 93 సెక్షను ప్రకారం అమలుపరచబడిన అధికారమును ఉపసంహరించవలెను- ఆ రాష్ట్రములలో శాసనసభలు తిరిగి వ్యవహరించునట్లు చేయవలెను.

(బి) అట్టి రాష్ట్రములలో ప్రజాప్రతినిధులుగల మంత్రివర్గములు తిరిగి పని చేయుటకు అవకాశ మివ్వవలెను.

(సి) అట్టి మంత్రివర్గములను ఏర్పాటు చేయు సందర్భంలో శాసనసభియందు ఎక్కువ ప్రాబల్యంగా ఉన్న పార్టీ తాలూకు ప్రతినిధి ప్రధానమంత్రిగా ఉండి, శాసనసభలోని యితర పార్టీల తాలూకు ప్రతినిధులనుకూడా తన మంత్రివర్గంలో

(4 వ పేజీ చూడుడు)

పెనామాకాలువను ధ్వంసం చేయుటానికి ప్రయత్నం

సాంటియాగో, మార్చి 31; పెనామాకాలువను ధ్వంసంచేయటానికి యత్నం జరిగిందని అట్టి నేరానికై యిప్పుడు నిర్బంధంలో నున్న ఒక జర్మన్ విధ్వంసకుడు తెలిపాడట. రెండు చిలియన్ నావలు యిటీవల నష్టమగుటకుకూడా యీ విధ్వంసకుల చర్యలే కారణమని కూడా అతడు చెప్పాడు. (అ. ప్రె)

కొరియా, ఫార్మొజాలు: జపాన్‌తో సమైక్యం

జపాన్‌ప్రభుత్వ ప్రకటన

లండన్, ఏప్రెల్ 1: కొరియా ఫార్మోజాలను జపాన్‌లో కలిపివేసుకొన్నట్లు జపాన్ ప్రభుత్వం ప్రకటించిందని టోకియోరేడియోలో చెప్పారు.

యుద్ధంలో ఆ రెండుదేశాల ప్రజల సంపూర్ణ సమధిక సహకారాన్ని పొందేందుకే ఈ పనిచేసినట్లు ఇక్కడి విషయజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

ఈ సందర్భంలో కొలదికాలంగా ప్రయత్నాలు జరుగుతూవచ్చాయి. ఈ రెండుదేశాల ప్రజలూ జపాన్ ప్రధాన సైన్యంలో చేర్చుకోవడం మొదలుపెట్టారు లోగడ. కాని అందువల్ల అట్టే ప్రయోజనం లేకపోయింది. దానిమీదట వారికి జపాన్ పౌరస్వాతంత్ర్యం ఇవ్వడం మొదలుపెట్టారు. చివరకిప్పుడు ఈ విధంగా కలిపివేసుకొన్నారు.

పంటలధరలకు లోకసభ

డా. నజీర్ అహ్మద్ సూచన

బొంబాయి, మార్చి 31: వ్యవసాయపదార్థాల ధరలను సుస్థిరం చేయడానికని సంయుక్త జాతులవారు లోకసభ ఒకటి ఏర్పాటుచేయవచ్చునని టెక్నాలజికల్ రిసెర్చి లేబరేటరీ డైరెక్టర్ డాక్టర్ నజీర్ అహమ్మద్‌గారు సూచించారు.

వీరి మధ్యనే శాస్త్రజ్ఞుల రాయబారంలో అమెరికా, కెనడా, బ్రిటన్ వగైరా దేశాలు తిరిగి వచ్చారు. భారతదేశం వ్యవసాయపరం కనుక అంటి లోకసభ అంటే ఆసక్తి కలుగుతుందని అహ్మద్‌గారు చెప్పారు.

మళ్లీ క్షామంరాదని చెప్పలేను

భారతదేశంలో ఆహారస్థితి ఇంకా విషమంగానే వున్నదని బ్రిటిష్ ప్రముఖుని సూచన

[అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్]

న్యూయార్కు, ఏప్రెల్ 1: బెంగాలులో వచ్చిన బ్రహ్మాండమైన క్షామం సమసిపోయినప్పటికీ, భారతదేశంలో ఆహారపరిస్థితి ఇంకా విషమంగానే వున్నదని బ్రిటిషు మిత్రుల అంబులెన్స్ సంఘాధిపతి మేజర్ అర్నెస్టాండర్ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటిస్తున్నారు. ఇదేమి ఇంకా ఇలాకూడా తెలియజేస్తున్నారు. పునర్నిర్మాణ. పునరుద్ధరణ కార్యక్రమాలపాలలో భారతదేశానికి అమెరికా సహాయపడడం అవసరం. భారతదేశ సహాయార్థం ఏర్పడిన అమెరికన్ మిత్రులు 12 లక్షల డాలర్లు వసూలుచేసి, ఇండియాకు ముఖ్యంగా ఔషధాలు పంపడం అవసరం. భారతీయులకు ప్రస్తుతం అవసరంగా కావలసింది ఔషధాల సహాయమే. ఇంతేకాదు! పుష్టికరమైన విటమిన్ ఆహారాన్ని పంపవలసిందనికూడా కోరుతున్నాను. మలేరియా, గ్రహణి మొదలైన వ్యాధులు విపరీతంగా వ్యాపిస్తున్నవి. భారతదేశంలో పనిచేస్తున్న ఏ అధికారికీ దూరదృష్టి అన్నమాట కనిపించదు. ఆహారధాన్యాల నిల్వ తగినంత గాలేదు. వచ్చేవారం వాషింగటన్ వెళ్లినప్పుడు హాలిఫాక్స్ ప్రభువును కలుసుకొని మాట్లాడతాను. జపానుతో యుద్ధం చాలాకాలం జరగవచ్చు కాబట్టి, భారతదేశంలో మరొక క్షామం రాదని హామీయివ్వలేను. కాని, ఇండియా సవ్యంగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకుంటే, బెంగాలులోవచ్చినంత తీవ్రమైన కాటకం రాదనే చెప్పవచ్చు."

నాయకత్వం వదులుకొన హెర్ హిట్లర్ సంసిద్ధత

యుద్ధం 3 వారాల్లో ముగియవచ్చునని నమ్మకం

(యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా)

లండన్, ఏప్రిల్ 1: హిట్లర్ తన సేనాధిపతులనూ, ఇతర ప్రముఖులనూ పిలిచి జరిపిన సమావేశం ఉమయులై కొన్ని వివరాలు తెలియవస్తున్నాయి.

ఏకైక నాయకత్వంనుంచి తప్పుకోవడానికీ, కెస్సెల్రింగ్, సూర్మన్, రుండ్‌స్టెడ్, హిప్లర్, గోరింగ్, డోనిట్జ్‌లతో ఒక సలహాసంఘం ఏర్పరచడానికీ హిట్లర్ తన సంసిద్ధతను పలికిస్తున్నాడట.

సేనాధిపతులు మిత్రరాజ్యాలతో సంప్రతింపులు జరపడానికికూడా హిట్లర్ అంగీకారం తెలిపాడట. దేశంలో శాంతిని కాపాడే బాధ్యత హిప్లర్ వహిస్తాననికూడా అన్నాడట. కాని ఇందుకు సేనాధిపతులు అంగీకరించలేదట.

యుద్ధ కార్యవర్గ సమావేశానికి కెస్సెల్రింగ్ గోరింగ్ ఇద్దరిలో ఎవరూ హాజరుకాలేదట హిట్లర్‌కూడా తాను చేయకలిగించి చేయడమయిందనీ యుద్ధంలో ఓటమి సంభవించిందనీ అభిప్రాయపడ్డాడట.

యుద్ధం మూడువారాలలో ముగుస్తుందని బర్లిన్‌లో అభిప్రాయ పడుతున్నారు

జర్మన్ సేనానుల ప్రత్యుత్తరం

స్టాక్‌హోమ్, మార్చి 31: యుద్ధరంగములో జర్మనులకు కొత్తకొత్త అపజయా

(2-వ పేజీ చూడుడు)

రాజకీయ ఖైదీల విడుదల జరగవచ్చు

వేవెల్, అమెరీ సమాలోచన ఫలితం ఏమవుతుంది?

(యునైటెడ్ ప్రెస్)

లండన్, ఏప్రిల్ 1: ఇండియామంత్రి అమెరీ, వైస్రాయి వేవెల్ ఉభయులూ ఇప్పటికి వారంరోజులనుంచీ సమాలోచనలు జరుపుచున్నారు. బ్రిటిషు ప్రధాని చర్చిల్ యుద్ధగమనాన్ని పరిశీలిస్తున్నకారణంచేత అమెరీ, వేవెల్ సమాలోచనలు స్పష్టమైన పరిణతికి రాలేదు. ఏదో ఒక కొత్త పథకాన్ని తయారుచేసిన మీదటనే బ్రిటిషు ప్రభుత్వం వేవెల్ ప్రభువును లండనుకు పిలిపించిందనే వదంతి నిరాధారమైనదని తేలిపోయింది. బ్రిటిషు ప్రభుత్వం ఇల్లాంటి పథకాన్ని దెన్నియారు చేయలేదు.

మొత్తంమీద వైట్‌హాల్ రెండు విషయాలలో తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తున్నది. భారత సమస్య సంతృప్తికరంగా పరిష్కరించకపోయినట్లయితే, (1) పార్లమెంటు ఎన్నికలలోటోరీ వర్గ ప్రభావ వ్యక్తి ఏమి కాబోతున్నది? రెండు: ప్రాచ్యఖండంలో అమెరికా పరిస్థితితో పోల్చిచూస్తే బ్రిటిషు పరిస్థితి ఎలా వుండబోతుంది?

భారతీయులందరూ ముందు ఏకాభిప్రాయానికి రావడం అవసరమని వైట్‌హాలు పట్టుదల చూపవచ్చు. కాని భారతదేశ పరిస్థితిని ప్రత్యక్షంగా చూస్తున్న బ్రిటిషు వారికి వేవెల్ ప్రభువుకు సైతం బ్రిటిషు పలుకుబడికి ఏ అవస్థపట్టిందీ, అమెరికన్ ప్రతిష్ఠ యేవిధంగా యెక్కువవుతున్నదీ తెలియని విషయంకాదు.

కాంగ్రెస్ నాయకుల విడుదలద్వారా బ్రిటిషు ప్రభుత్వం ఒక సూచన చేయవచ్చు. హోం మెంబర్ సూడీని కూడా వేవెల్ పిలిపించమన్నాడు కాబట్టి రాజకీయ ఖైదీల విడుదల జరగవచ్చుననే తోస్తున్నది.

చెప్పదగ్గ రాజ్యాలు రష్యా అమెరికాలే

న్యూయార్కు, మార్చి 31: బ్రిటిషు సామ్రాజ్యం విడిపడిపోతున్నట్లు ఉందనీ నిజంగా పెద్దవి శక్తిగలవిగా చెప్పుకోదగ్గ రాజ్యాలు అమెరికా రష్యాలేననీ డెయిలీ న్యూస్ పత్రిక సంపాదకీయం వ్రాసింది. ఫ్రాన్స్‌నుగాని చైనానుగాని మహారాజ్యాలుగా లెక్కించలేదు.

అగ్రరాజ్యత్రయంలో బ్రిటిషు సామ్రాజ్యానికి గల సభ్యత్వార్హత హీనమైనదిగా ఉందని ఈ పత్రిక వ్రాస్తున్నది. తెల్ల అధినివేశ రాజ్యాలు కెనడా, ఆస్ట్రేలియా న్యూజీలండ్, దక్షిణాఫ్రికా వాస్తవానికి స్వతంత్రంగా ఉండనే ఉన్నవి. తమ దేశాలు వాటి సామ్రాజ్యయుద్ధాల్లోకి సేనలను పంపటం వాటికి ఇష్టంలేదు కాని మన లోకమంతటా బ్రిటిషు సామ్రాజ్యంకోసం సైన్యాలు పంపవలసి వస్తోంది. పోగా మిగిలిన నల్లరాజ్యాలు, అందులోను ముఖ్యంగా భారతదేశం మరీ మరీ రుసరుసలాడుతున్నవి చూడగా బ్రిటిషుసామ్రాజ్యం విడిపడిపోతున్నట్లున్నదని ఈ పత్రిక వ్రాస్తోంది.

బ్రిటన్ అమెరికాలతో సోవియట్ ప్రభుత్వ వేచి

శాన్‌ఫ్రాన్సిస్కో సభలో లుబ్లిన్ కమిటీకి ప్రాతినిధ్య సమస్య

లండన్, ఏప్రెల్ 1: శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి సోవియట్ ప్రభుత్వం తమ విదేశాంగ కార్యదర్శినిగాక, అమెరికాలోని తమ రాయబారిని పంపడానికి నిశ్చయించడంతోనే భద్రతా సభ బలహీనమైంది. పోలిషు ప్రభుత్వం (లుబ్లిన్) ప్రాతినిధ్యం విషయంలో అగ్రరాజ్యాల మధ్య తీవ్ర అభిప్రాయభేదాలు ఏర్పడే సూచనలు బాగా కనిపిస్తున్నవి.

యాల్టాలో నిర్ణయింపబడిన ప్రకారం ఐక్యజాతీయ పోలిషు ప్రభుత్వం యేర్పడకపోతే లుబ్లిన్ కమిటీ ఆహ్వానించలసిందని రష్యా గట్టిపట్టుపట్టింది. బ్రిటన్ నిర్మొగమాటంగా సోవియట్ కోరికను నిరాకరించింది. "అమెరికా సమాధానాన్ని నిరీక్షిస్తూ ఉంది", అని టాస్ ఏజెన్సీ ప్రకటించినా అమెరికాప్రభుత్వం లుబ్లిన్ కమిటీవిషయంలో, తనవైఖరిని ఏమీ మార్చుకొనే సూచనలేదు. టాస్ ఏజెన్సీ (రష్యా అధికారవార్తా ప్రచార సంస్థ) బ్రిటన్‌ను గురించి ముందుగా ఏమీ చెప్పవందువల్ల అసలు రష్యా సూచనను చర్చిల్ అంగీకరించినాడనీ తరువాత ఉన్నత అధికారులెవరో ఒకరు లుబ్లిన్ పోల్స్‌ను మాత్రమే ఆహ్వానించడం సాధ్యంకాదని చెప్పినారనీ ఊహింపబడుతున్నది.

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి పూర్వం ఐక్యపోలిష్ ప్రభుత్వస్థాపన సాధ్యంకావచ్చు అని అమెరికా అభిప్రాయపడుతూ ఉండినందుకు మాస్కో సూచనను నిరాకరించినట్లు తెలుస్తూఉంది. లుబ్లిన్ కమిటీ ఫ్రాన్సిస్కో సభలో ప్రాతినిధ్యం కోరుతూ అమెరికాకు పంపిన విజ్ఞప్తిని రష్యా బలపరచింది.

చిన్నరాజ్యాల ఆందోళన

తమ ఖోటింగును మూడు రెట్లు హెచ్చించుకోడానికి రష్యా అమెరికాల ప్రయత్నాన్ని ప్రతిఘటించడం ఎలావా అని యూరప్‌లోని చిన్న రాజ్యాలవారు తీవ్రంగా ఆలోచిస్తూ ఉన్నారు. తమ ప్రయత్నంలో ఫ్రాన్స్, చైనాలు తమకు స్తోమతు ఇవ్వవచ్చునని వీరు ఆశించుతూ ఉన్నారు.

అల్పరాజ్యాలకు సప్తదాయకంగా ఉండేలాగా వ్యాపారసౌకర్యాలు సంపాదించుకోగలం

2 వ పేజీ చూడుడు

వియన్నా పై విజృంభణ

రెండు సోవియటుసేనల భీకరదాడులు

మాస్కో, ఏప్రిలు 1: లాయిటరు ప్రత్యేక విలేఖరి యిలా తెలుపుచున్నాడు:—

పశ్చిమరంగంలో జర్మనుబలం పూర్తిగా శిథిలమై పోతూ వుండడంగా పూంకీ రంగంలో కూడా వియన్నామీదికి దడెత్తిస్తూ ఉన్న రష్యను బలాలను ఎదిరించలేక జర్మను సేనలబలం క్షీణించి పోతోంది.

అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో తప్ప చాలాచోట్లలో జర్మను నిరోధం అంతమైనదనియే చెప్పవచ్చు. అనుకొన్నదానికంటె అత్యంత హీనస్థితిలో జర్మనులున్నారు. ఇట్టి పరిస్థితిలో ఆస్ట్రియా ఆక్రమణకే యుద్ధం ప్రారంభం కాబోతోంది.

బ్రాటిస్లావునుంచి హంగేరియన్ యుగోస్లావు సదిహద్దు వరకు 300 మైళ్లు పొడువునగల రంగంలో మార్షల్ టోల్బుఖిన్ మార్షల్ మాలినోవిస్కీ సేనలు, బ్రాటిస్లావు చిమున్నా, వీనర్ న్యూస్టాట్ అను పట్నాల వైపు భీకరదాడులు సాగిస్తున్నాయి. ఈ పెట్టసేనలకు విశేషసంఖ్యా సోవియటు విమానాలు, బ్రహ్మాండమైన శతఘ్నులతోడ్పడుచున్నవి. రెండు సోవియటు సైనిక సమూహాలు మూడుదిశలుగా డాన్యూబు ఉత్తర దక్షిణ దిశలనుండియు దక్షిణంలోని కొండ ప్రదేశము నుండియు వియన్నామీదికి తోసుకొని పోవటానికి ప్రయత్నిస్తున్నవి.

మార్షలు మాలినోవిస్కీ సైనికులు బ్రాటిస్లావువైపు అతిత్వరగా ముందుగా సాగుతూ ఉండే కొద్దీ వారి బాటుఫిరంగులు బ్రాటిస్లావు బాహ్యరక్షణలను ధ్వంసం చేస్తున్నాయి. డాన్యూబు దక్షిణాన మార్షల్ మాలినోవిస్కీ బలాలు మార్షల్ టోల్బుఖిన్ సేనలు సంధిస్తూ ఉండే ప్రదేశంలో జర్మనుల నిరోధం బలీయమై యున్నప్పటికీ వీనర్ న్యూస్టాట్ సమీపంలో టోల్బుఖిన్ సేనలు తొందరగా విజయాలు సాధించబట్టి, శత్రుబలాల ప్రతిఘటన నిష్ఫలయోజనమగుచున్నది.

వియన్నాకు 33 మైళ్లలో

ఆస్ట్రియా ప్రధాన వైహానిక పారిశ్రామిక కేంద్రమగు వీనర్ న్యూస్టాట్‌కు 19 మైళ్లు ఆగ్నేయంలో గల బ్రోస్టాన్ పట్నం రష్యనుల వశమైందని స్టాలిన్ ఉత్తరువు తెలుపుతోంది. ఈవిజయంవల్ల రష్యన్ బలాలు వియన్నాకు 33 మైళ్ల దూరంలోనున్నారు. అదిగాక వియన్నాయొక్క ప్రధాన ముఖద్వారములలో నొకటియగు ట్రాన్వాయూకూడా రష్యనులకే వశమైంది. ఈస్థలం బ్రాటిస్లావుకు 28 మైళ్ళు యీశాన్యంలో నున్నది. బ్రాటిస్లావుకు 14 మైళ్లు యీశాన్యంలో గల జెంట్‌పట్నం 37 మైళ్ల దూరంలో గల ప్లోయిస్టాడ్ పట్నాలుకూడా అగ్ర

4 వ పేజీ చూడుడు

హిట్లర్ జపాన్ పారిపోతాడా?

లండన్, మార్చి 31: జపాన్‌లోని జర్మన్ రాయబారి, జపాన్ విదేశాంగ మంత్రి కలుసుకొని మాట్లాడారని టోకియో రేడియోలో చెప్పారు. ఏ విషయమై సంప్రతించారో తెలియదు. కాని, హిట్లరూ, అతని అనుచరులు కొందరూ జపాన్ పారిపోవడానికి ప్రయత్నించవచ్చునని ఇతరత్రా తెలియవస్తోంది.

జపాన్‌పై దండయాత్రకు అమెరికన్ సేనల తయారు

న్యూయార్కు, ఏప్రిల్ 1: 15 వందల అమెరికను బలగాలు ఒకసారా దీవిలో దిగినవనీ, ఈ బలగాలకు నూరుటాంపులు వత్తాసిగా ఉన్నాయనీ టోకియో రేడియోలో చెప్పారు. దిగుబాటు ఇవ్వాళ ఉదయం గం. 8 లకు ప్రారంభమైంది. ఝుర్యూదీవి సముదాయంలో ఈ దీవికి సమీపంగా ఉన్న ఇతర దీవులలోకూడా అమెరికన్లు దిగుతున్నట్లు అ రేడియోలోనే చెప్పారు.

ఈ దీవి జపాను ప్రధాన భూభాగానికి 350 మైళ్లల్లో వుంది. వైశాల్యం 208 చ. మైళ్ళు. పర్వతమయ ప్రదేశం. ప్రధాన పట్టణం నాహా. అక్కడి జనాభా రమారమి 60 వేలు. కొనాయూద్వీప సముదాయం స్వాధీనం అయిన తర్వాత ఈ దీవిలో దిగడం సాధ్యమయింది. ఈ సందర్భపు యుద్ధంలో 14 వందల పైచిలుకు ఓడలు పాల్గొన్నాయి. 60 లేక 80 వేల మంది జపానీయులు ఈ దీవి రక్షణ కొరకు పోరాడినట్లు అంచనా.

ఈ దీవి వశమవడంవల్ల జపాను ప్రధాన భూభాగం మీదా, చైనా కోస్తామీదా దండయాత్ర జరపడానికి అనుకూల్యం ఏర్పడిందని అమెరికా నౌకాధ్యక్షులు అభిప్రాయ పడుతున్నారు. ఈ దీవిలో మూడోభాగం సైనిక నౌకా జలగాలకు ఉపయోగపడుతుంది. దీని దక్షిణభాగంలో 5 వైమానికాశ్రయాలున్నాయి. పడమటికోస్తా పొడుగునా రైలుమార్గం, రస్తాఉన్నాయి. ఇక్కడ స్థిరంగా అమెరికన్ ఫైటరు జపానుపైకి నిరాఘాటంగా పోయి రావచ్చు.

ఒకనాడు పడమటి కోస్తాను ఛాటాన్, జాంపామిసాకీలమధ్య ఇంకా దిగుబాటులు జరుగుతున్నాయి.

శనివారంనాడు అమెరికన్ సేనలు హిదాషీకియామా, నిషీకామిజామా అనే నీరులలో దిగినట్లుకూడా టోకియో రేడియోలో చెప్పారు.

రక్షితరాజ్యాల భవిష్యత్తు

వాషింగ్‌టన్, ఏప్రిల్ 1: రక్షిత రాజ్యాల విషయంలో ఒక అంగీకారానికి రాగలందులకై అగ్రరాజ్యాల ప్రతినిధులు శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి ముందు కలుసుకోవడం మంచిదని వాషింగ్‌టన్ ప్రభుత్వం సూచించినది. చైనా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికాలు ఈ చర్చలు జరపాలని అమెరికా అభిప్రాయ. ప్రస్తుతం వేరు వేరు దేశాల రక్షణాధీనంలో ఉన్న రాజ్యాన్నీ ఒక అంతర్జాతీయ ధర్మకర్తల సంఘం క్రిందకు చేరాలని అమెరికా సూచిస్తోంది. సంపూర్ణ స్వాతంత్ర్యానికి తారతీయగల స్వపరిపాలనా విధానాన్ని ఈ రక్షిత రాజ్యాలలో అమలు జరపాలని ధర్మకర్తలను అంతర్జాతీయ సంస్థ కోరుతుంది. వాణిజ్యం, విమానయాన సౌకర్యాలు ఇత్యాది విషయాలలో విచక్షణ ఉండరాదని అమెరికా పథకం ప్రకటించుతూ వున్నది.

ఈ అయిదు అగ్రరాజ్యాల సమావేశం సాధ్యం గాకపోతే ఈ విషయాన్ని డిప్లొమాటిక్ వర్గాలద్వారా చర్చిస్తారు.

శాన్‌ఫ్రాన్సిస్కో సభకు ఒక పక్షముగా నాహింసుటలో జరుగవలెనని అమెరికా సూచించినది. ప్రపంచ శాంతి రక్షణ అమెరికా ఆధ్వర్యాన ఒక ధర్మకర్తృత్వ సంఘం ఏర్పడాలనీ, ఇదిన్నీ ముమ్మందు స్థాపింప నిర్ణయమైన ఆర్థిక, సాంఘిక సంఘాలవలెనే వుంటుందనీ అమెరికా పథకం ప్రకటించుతూ వున్నది.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా రోజు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్"సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.
ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

అల్యూమినియం సామానుల భారీ సప్లయి

యుద్ధం జరుగుతున్నప్పటికీ, అల్యూమినియం సామానులు భారీగా అందులో సగం ధరలకే సప్లయి అవుతున్నవి. అలి యింకను చౌకగానూ, భారీగానూ అమ్మకము కాగలవనుట నిస్సందేహము.

ప్రస్తుతము ప్రజలు తమకు కావలసిన సామానులు లోకల్ సాపులలోను, వీధుల వెంబడి తిరుగుచు అమ్మెడివారివద్దను సదరు సామానులపైన మూడ్రవేసి యుండు కంట్రోలు ధరలకే కొనవలెనని కోరబడుచున్నారు. రకాలను బట్టి అవి తులం 1-3 సుమారు 5, 5½, 6 పైసలు వంతున అమ్మబడును.

ప్రజలకు సరుకు పుష్కలముగా సప్లయి కాగలందులకు, ఫ్యాక్టరీలకు డిస్ట్రిబ్యూటర్లకు యింకను కొంతకాలమ్యవధి కావలసియున్నది. అంతవరకు ఓపిక పట్టి వుండవలసినదిగా ప్రజలను కోరుచున్నాము. అతురత, సందడి అనవసరము, సంఘశ్రేయమునకు ఆటంకము.

కొద్ది కాలములోనే ఫ్యాక్టరీలు పుష్కలముగా సామానులను తయారుచేయగలవు.

జీవన్‌లాల్ (1929) లిమిటెడ్.

హంచంద్ కే. షా,
మేనేజింగు డైరెక్టరు.

కలకత్తా, బొంబాయి, మదరాసు, రాజమండ్రి, ఢిల్లీ, ఏజెన్సీ.

కావలెను

దిగువ తెలుపబడిన పూళ్లకు మా దిన, వార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు న్యూస్ వెండర్లు కావలెను.

1. { మోరి, అంతర్వేదిపాలెం, తేకి శెట్టిపాలెం, మలికపురం.
2. సోంపేట,
3. శృంగవరపుకోట,
4. పూండూరు.

వివరములకు:— మేనేజరు.
ఆంధ్రపత్రిక కార్యాలయము,
పోస్టుబాక్సు 212, మదరాసు

గంటలపంచాంగం

పార్థివ సం॥ అధిక చైత్ర బ॥ పంచమి
1945 సం॥ ఏప్రిల్ 3 మంగళవారం
మం॥ పం ఉ 7-3 జ్యేష్ఠ రా 2-21. శేష వర్జ్యం ఉ 8-27 వరకు.
బ॥ షష్ఠి ఏప్రిల్ 4 బుధవారం
బు॥ మ ఉ 7-52 మూల రా 3-26 వర్జ్యం 10-40 మొ 12-20 కు.



ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ అధికచైత్ర బ॥ పంచమి
మంగళవారము

సప్రూసంఘ సలహా

రాజప్రతినిధి లండను బయలుదేరి వెళ్లి రమారమి రెండువారములు కావచ్చిననూ, భారత సమస్యపట్ల బ్రిటిషు ప్రభుత్వ వైఖరి మార్పుచెందిన సూచనలు ఇంతవరకేవీ కానరాలేదు. భారత తాత్పర్యాలను గూర్చి సామాన్యంగా సానుభూతిని ప్రకటించే బ్రిటిషు పత్రికలు కొన్ని వేవెల్ రాకను పురస్కరించుకొని, స్వస్తివాచకాలను చెప్పడం తప్పితే, ప్రధాన సమస్యల విషయమై బ్రిటిషు ప్రభుత్వ ధోరణిలో నాటికీ నేటికీ అణుమాత్రమైనా భేదం కనుపించడంలేదు సామ్రాజ్యసంబంధ మహాసభకు భారత రాయబార వర్గ నాయకులుగా వెళ్లిన సర్ మహమ్మద్ జఫరుల్లాఖానుగారు భారత సమస్యా పరిష్కార విధానాన్నీ, బ్రిటిషు ప్రభుత్వంవారి కర్తవ్యాన్నీ స్పష్టీకరిస్తూ ఇదివరలోగంభీరమైన ప్రకటన ఒకటి చేసివున్నారు. ఈ ప్రకటన బ్రిటిషు అనధికార వర్గాలలో కొద్దిపాటి సంచలనాన్ని కలిగించిందేమోగాని, బ్రిటిషు ప్రభుత్వంవారి చిత్తాన్ని ఏకోణానా చలింప చేసినట్టు లేదు. భారత శాసనసభలో పైనందిన ప్రభుత్వ పరాజయాలు ప్రజాస్వామ్య సిద్ధాంతాల నాదరించే ఏ ప్రభుత్వానికైనా తలవంపులు ఘటింప చేయవలసినవే. కాని, భారత శాసన సభాంగణంలో ఆర్థిక సభ్యులు రేస్ మన్ గారన్నట్టు పరాజయ పరంపరకు ప్రభుత్వంవారు వాడుక పడిపోయినారు; కాబట్టి ఇందుకు ఆశ్చర్యపడవలసిందేమీలేదు. శాన్‌ఫ్రాన్సిస్కో సభకు నియమించబడిన భారత ప్రాతినిధ్యాన్ని ఆక్షేపించని ప్రధాన భారత రాజకీయ సంఘ మొక్కటికూడా లేదు. చివరకు పోలిషు లుబ్లిన్ ప్రభుత్వానికి శాన్‌ఫ్రాన్సిస్కో సభలో స్థానమివ్వక పోవటాన్ని నిశితంగా విమర్శిస్తూ శాన్‌ఫ్రాన్సిస్కో ప్రాతినిధ్యానికి ఇండియాయొక్క అర్హత ఏమని రష్యా అభిక్షేపిస్తున్నది. చర్చిల్, ఎమరీ ప్రభృతులు ఈ ఎత్తి పొడుపును దిగమింగి పూరుకుంటారేగాని, పెదిమె మెదల్చి జబాబు చెప్పేటట్టులేరు.

ఇట్టి పరిస్థితిలో భారత సమస్యా పరిష్కారం నిమిత్తమై సప్రూ సంఘంవారు చేసిన హెచ్చరికను బ్రిటిషు ప్రభుత్వం ఎంతవరకు మన్నించుతుందో చెప్పలేము. రాష్ట్రాలన్నిట్లో పునఃస్థాపన కాబూయ్యే మంత్రివర్గముల స్వరూప నిర్ణయాన్ని గురించి అభిప్రాయ భేదానికి కొంత అవకాశముండినప్పటికీ కేంద్రంలో జాతీయ ప్రభుత్వ నిర్మాణాన్ని గురించిన్నీ, రాష్ట్రీయులలో 93 వ శక్షను పరిపాలన అంతరించవలసిన అవసరాన్ని గురించిన్నీ, ఏ విధమైన భిన్నాభిప్రాయమూ దేశంలో లేదు. ఇందుకుగాను ప్రభుత్వంవారు మొట్టమొదట రాజకీయ నిర్బంధితులను యావన్మందినీ విడుదల చెయ్యవలెను; రెండవది భారత దేశంయొక్క సంపూర్ణ స్వాతంత్ర్య హక్కును అంగీకరించవలెను. ఈ రెంటిద్వారా బ్రిటిషుప్రభుత్వంయొక్క చిత్తశుద్ధీ, హృదయ పరివర్తనలు వెల్లడికాగలవు. సప్రూసంఘంవారు ప్రకటించిన విధంగా, నేడు భారత దేశంలో ప్రత్యక్షమౌతున్న ఆర్థిక దుస్థితినిబట్టి అయితే నేమి, అంతర్జాతీయ వ్యవహారాల్లో క్షణక్షణమూ కలుగుతున్న అద్భుత పరివర్తనమునుబట్టి అయితే నేమి, భారత దేశం వెనువెంటనే స్వతంత్ర దేశంగా వ్యవహరించవలసిన అవసరం ఏర్పడింది. భారత దేశంయొక్క క్షేమాభివృద్ధులకేగాదు, ఇకముందు జరుగవలసిన యుద్ధకాండలో మిత్రపక్షానికి విజయం సమకూరేటందుకు గాని, ప్రపంచ శాంతి భద్రతలు సుస్థిరమై వుండేటందుకు గాని, సత్వర భారత స్వాతంత్ర్యం అత్యవసరమని వేరే చెప్పవలసిన పనిలేదు. యావద్భారత దేశంలోనూ, కాంగ్రెసుకు గల స్థానం అద్వితీయమని ఇదివరలో జరిగిన కేంద్రశాసనసభ ఉపఎన్నికలేగాదు, ఇటీవల సరిహద్ద, ఆస్సాము రాష్ట్రీ పరిస్థితులుకూడా విశదము చేసినవి. కాంగ్రెసును కాదని ప్రభుత్వంవారు భారత సమస్యను ఏనాటికిన్నీ పరిష్కరించలేరు. రెండుకండ్లతో చూస్తూకూడా ప్రభుత్వంవారు భారత ప్రజల సహనాన్ని మరిమరి పరీక్షిస్తూవుండటం అవివేక మనకతప్పదు. ఆలసించిన కొద్దీ భారత బ్రిటిషు సంబంధం మరింత విషకలితంకాకమానదు. అందుచేత, ఇంతట నైనా బ్రిటిషువారికి వివేకోదయం కలిగేట్టుంటే సప్రూ సంఘ సూచనలను ఆమోదించి, భారత జాతీయ వర్గాలతో సమాధాన పడటం తప్ప గత్యంతరం లేదు.

కీ॥ శే॥ ముల్లాజోశ్యుల వెంకన్న పంతులుగారు

విజయనగరం, మార్చి 31: డా॥ ముల్లాజోశ్యుల వెంకన్న పంతులుగారు, సుప్రసిద్ధ పండితులు నిన్న ఉదయం కాలధర్మం నొందిరి. వీరు ఆక్సఫర్డు డిక్షనరీకి వ్రాసి సంపుటంపిరి. లండను రాయలు తిలకరి సొసయిటీవారు వీరి కీ మధ్యనే డాక్టరు ఆఫ్ లిటరేచరు బిరుదునొసంగిరి. వీరు పత్రికలలో సహాయ సంపాదకులుగా నుండి, చింతామణిగారికి తోడ్పడి యుండిరి. అనేక ప్రముఖ పత్రికలకు యీ వూళ్లనుండు ప్రత్యేక విలేఖరిగా నుండిరి. వీరి గౌరవార్థం మహారాజా వారి హైస్కూలు నేడు మూసివేయబడెను. స్వ. వి.

శివలెంక బుచ్చయ్యగారి భార్య వియోగం

బదర, ఏప్రిల్ 1: శ్రీ శివలెంక బుచ్చయ్యగారి భార్య జ్ఞానమ్మగారు నిన్న రాత్రి పెనమలూరులో మరణించారు.

జర్మనీలో అప్రతిహత పురోగమనం

లిప్‌స్టాట్‌వద్ద మిత్రబలాల కలయిక

లండన్, ఏప్రిల్ 1: పశ్చిమరంగంలో మిత్రసేనలు మ్యూన్‌స్టర్‌నగర పొలిమేర్లను చేరినవని జర్మన్ న్యూస్‌ఏజెన్సీ ప్రకటిస్తున్నది. ఈ నగరం అనేక రహదార్లకు హబదలి ఇది హానోవర్, బర్లిన్‌నగరాలకు వెళ్లే రహదారిపై వున్నది. అమెరికన్ ప్రథమ సైన్యం పాడర్‌బరన్ పట్టణాన్ని ఆక్రమించినవి. ఐతే, పట్టణంలో బెదురుగా జర్మన్ ప్రతిఘటన అక్కడక్కడ సాగుతున్నది. జనరల్ పాటన్ కవచదళం పూర్డాను ఈశాన్యంగా 21 మైళ్లలో వున్న ఓబర్‌సీస్ట్ పట్టణ పరిసరాలను చేరింది.

ఫీల్డ్‌మార్షల్ మాంట్‌గొమెరిసేనలు రైన్ నదిదాటి తూర్పుదిశగా దాదాపు 100 మైళ్లు పురోగమించినవి. మధ్యరంగంలో జర్మన్ రక్షణస్థానాలలోకి బాగా చొచ్చుకుపోయినవి. ఇక్కడ జర్మన్ ప్రతిఘటన చితికిపోయింది. శత్రురక్షణ స్థానాలలో కొట్టిన గండ్లద్వారా మిత్రటాంకు, యంత్ర కాల్బలదళాలు మహాప్రవాహం మాదిరిగా చొచ్చుకుపోతున్నవి.

శత్రుపలాయనం

ఈ మిత్రబలాలు జర్మనీలోకి 100 మైళ్లకు ఎక్కువగానే పురోగమించినవి. అమెరికన్, బ్రిటిషుసేనల శరవేగ పురోగమనానికి తట్టుకోలేక జర్మనులు కాలికొద్దీ పలాయనమవుతున్నారని 21 వ సైన్యంతో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ముందుకు పోతున్న మిత్రసేనలకు విమానాలద్వారా పెట్రోలు సప్లయిచేయవలసివస్తున్నదంటే, ఎంత వేగంగా పురోగమిస్తున్నది. ఊహించవచ్చు. కెస్సెల్‌రింగ్ సేనల కుడిపార్శ్వం చిందరవందరై పోయింది. జర్మనుల గుండె నిబ్బరమూ, కట్టుబాటూ చితికిపోయినవన్నమాట. అమెరికన్ అగ్రదళాలు వార్జ్‌బర్గ్‌నుదాటి నూరెంబర్గుకు 40 మైళ్ల దూరంలో చేరినవి.

మిత్రసేనల సంధింపు

అమెరికన్ నవమసైన్యం, అమెరికన్ ప్రథమసైన్యం పాడర్‌బరన్‌కు నైరతిశేం 17 మైళ్లలో లిప్‌స్టాట్‌వద్ద కలుసుకొన్నవని 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. జనరల్ సింప్సన్ ద్వితీయ కవచదళ భాగాలుకూడా జనరల్ హాడ్జిసేనలను కలిసినవి. లిప్‌స్టాట్‌వద్ద మిత్రసేనల సంధింపు కారణంగా 4800 చదరపుమైళ్ల భూభాగం మిత్ర చక్రబంధంలో చిక్కుబడింది. 20 లేక 30 వేలమంది జర్మన్ సైనికులు ఈ చక్రబంధంలో చిక్కివుంటారు. అమెరికన్ నవమ ప్రథమసేనల కలయికవల్ల రూర్ పరగణా అంతా మిగతా జర్మనీతో వేరైపోయింది. ఇక్కడి జర్మనులకు ఇక సరఫరాలు అందడానికి వీల్లేదు.

స్పీయర్ ప్రాంతంలో రైన్‌నదినిదాటిన ఫ్రెంచిసేనలు అమెరికన్ సప్తమసైన్యాన్ని కలుసుకున్నది. డూయిస్‌బర్గు, బోన్ పట్టణాలమధ్య రైన్‌నదీతీరంలోవున్న స్థానాలనుంచి రెండు, మూడు జర్మన్ దళాలు మిత్రసేనలవొత్తిడి ఫలితంగా తిరోగమించ వలసివచ్చింది. రూర్‌కు ఉత్తరంగా మార్చలో మాంట్‌గొమెరీసేనల నిబ్బంధన అతి సంకృష్టీకరంగా సాగుచున్నది.

అమెరికన్ ప్రథమ, తృతీయసైన్యాలు జర్మనీలో 75 మైళ్లరంధ్రంలో పురోగమిస్తున్నవి. ఒక్క శుక్రవారంనాడే 25,000 మంది జర్మన్ సైనికులు ఖైదీలుగా చిక్కారు.

ఉత్తర జర్మన్ మైదానానికి చెందిన వేలకొద్దీ చదరపుమైళ్లలో మిత్రసేనలు శాఖోపశాఖలుగా విజృంభిస్తున్నవనీ, చర్చిల్, జర్మన్ టాంకులు ఈ సేనలకు ముందే దారి తీస్తున్నవనీ రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. చెల్లాచెదరై జర్మన్ సేనలు ఖంగారుతో కుందేటిపిల్లలు పరుగెత్తినట్లు పరుగెత్తిపోతున్నారు.

మిత్రసేనలు జర్మనులను వెంటబంతరముతూ వేటాడుతున్నవి. వెస్ట్‌ఫాలియాను ప్రతినిధిని ఒక్కణ్ణి పంపండి చాలు. అంతటితో అక్కడవున్న జర్మనులందరు లొంగిపోతారు. అని బ్రిటిషులు గా చిక్కిన నాజీలు చెబుతున్నారు.

చెక్ సరిహద్దుకు 100 మైళ్లలో

రెండు అమెరికన్ సేనలు చెక్ సరిహద్దుకు 100 మైళ్ల దూరంలో చేరినవి.

బొంబై, మార్చి 31: అఖిల భారత పత్రికా సంపాదకుల స్థాయి సంఘ సమావేశం ఈ ఉదయం 11 గం హిందూ సంపాదకులు కె. శ్రీనివాసన్ గారి అధ్యక్షతకింద జరిగింది. జెవ్వీగారు రాసిదున వీరు అధ్యక్షత వహించారు. వచ్చిన సభ్యులు: కె. శ్రీనివాసన్ (మద్రాస్ ఇండియా) జి. యస్. చహానీ, భరతన్, సులేమాన్‌జుంబార్, హెచ్. పి ఘోష్, ఎ డి. మణి, ఎస్. జి. వాజే, అమృతలాల్ సేఠ్, సదానంద్, పున్నయ్య, జోషియం ఆల్వా, హింకర్, విద్యాభాస్కర్, కాజిమ్. వీళ్ల ప్రెస్ అడ్వయిజర్ ఉపాధ్యాసేన్ గారు కూడా హాజరైనారు.

రష్యా నేచీ

(1 వ పేజీ తరువాయి)

గుటకు అమెరికా రష్యాకీ అదనపు పోటీగా ఆశిస్తూ ఉన్నదని ఒకరి అభిప్రాయం. ఈ అదనపు పోటీవల్ల పెద్దరాజ్యాల ప్రాబల్యం పెరిగి చిన్నరాజ్యాలు కేవలం చేతులెత్తివలసిన స్థితి యేర్పడుతూ వుంటుందని మరికొందరు అభిప్రాయపడుతూ ఉన్నారు.

"ఇండియాకు స్థానం ఇస్తే ఒప్పుకోలేదా?"

మాస్కో, మార్చి 31: పోలిష్ లూబ్లిన్ ప్రభుత్వానికి శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం రష్యా కోరింది. అమెరికా, బ్రిటిషు ప్రభుత్వాలు లూబ్లిన్ కమిటీని గుర్తించలేదనే విషయాన్ని సాకుగా పెట్టుకొని, ప్రాతినిధ్యం నిరాకరించినట్లయితే, అందుకు రష్యా సమ్మతించదనికూడా హెచ్చరిక చేసింది. పోలిష్ లూబ్లిన్ కమిటీకి శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో స్థానంలేకుండా చేయడానికి కారణమేమీ లేదని టాస్ ఏజెన్సీ వ్యాఖ్యానిస్తున్నది. టాస్ ఏజెన్సీ వ్యాఖ్యానంలోని ముగతవిశేషాలు ఇవి: "ఇండియా, లైబీరియా, పెరూల్లో ప్రభుత్వాలతో రష్యాకు ఏ విధమైన రాజకీయసంబంధాలూ లేవు. ఐనప్పటికీ ఈ దేశాలకు మీరు శాన్‌ఫ్రాన్సిస్కో సభలో ప్రాతినిధ్యం ఇవ్వడం లేదా? ఇండియా, తదితర దేశాలకు ప్రాతినిధ్యం ఇవ్వడానికి బ్రిటన్, అమెరికాలతో రష్యా ఏకీభవించలేదా? మొత్తంమీద ఈ విషయమై రష్యా మిత్రరాజ్యాలకు సూటిప్రశ్న వేస్తున్నది. లూబ్లిన్ కమిటీ ప్రాతినిధ్యం విషయంలో రష్యా తీవ్రవైఖరినేఅవలంబిస్తున్నది" టాస్ ఏజెన్సీ భావాలు రష్యన్ అధికారవర్గాల భావాలే. మిత్రరాజ్యాల తక్షణ సమాధానంకోసం రష్యా ఎదురుచూస్తున్నదట. మిత్రరాజ్యాలు వెంటనే ఇందుకు సమాధానం ఇవ్వకపోయినట్లయితే, ఈ సమస్య మరొక స్వరూపాన్ని పొందవచ్చునట.

ఆస్ట్రేలియా మంత్రి ప్రకటన

ఆస్ట్రేలియా విదేశాంగ వ్యవహారాల మంత్రి డా॥ ఈవాట్ అమెరికన్ సెనెటర్ బ్లూమ్ విమర్శకు సమాధానం చెపుతూ అధినివేశాలు కేవలం బ్రిటన్‌కు లోబడి ఉండి బ్రిటిషు వోటింగును పెపు చేయడమే అని తలంచుట సరిగాదన్నారు ఇరవై సంవత్సరాలుగా అధినివేశాలు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనుభవించుతూఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అనీ ఎలాంటి కంట్రోలునూ బ్రిటన్ నెలాయించడంలేదనీ ఈయన తెలియచేసినాడు. అమెరికాలాటిన్ అమెరికన్ రాజ్యాలతో తరచు సంప్రదిస్తూవున్నట్లే బ్రిటన్‌కూడా అధినివేశాలతో సంప్రదిస్తూ ఉందని ఈయన అన్నాడు.

అమెరికా వ్యాఖ్యలు

వోటింగ్ విషయంలో యాల్టారహస్య బుబబకీక, లుబ్లిన్ కమిటీ విషయమై రష్యా సూచన అమెరికా పత్రికల సంపాదకులను కలవరపెడుతూ ఉన్నది. రూజ్‌వెల్టు మార్షల్ స్టాలిన్‌ను వోటింగ్ విషయంలో బుజపరచినమాట హాస్యాస్పదమే అయితే! ఈచర్యవల్ల డంబర్టన్ ఓక్సు ప్రతిపాదనలకు కాంగ్రెసు బలాన్ని తగ్గించినట్లవుతుంది. అని న్యూయార్క్ టైమ్స్‌లో ఆర్థర్ క్రాక్ వ్రాసినాడు. బ్రిటిషు కామన్వెల్తుకు ఆరువోట్లు అన్నది అంతరించి పోయిందనుకుంటే మళ్లీ తలెత్తి దనికూడా ఈయన వ్రాసినాడు.

వోటింగ్ విధానంకంటే లుబ్లిన్ కమిటీ సమస్య మరీ క్లిష్టంగా ఉంటుందని న్యూయార్క్ హెరాల్డు ట్రిబ్యూన్ పత్రిక వ్రాసింది. అమెరికా సమాధానం సక్రమంగానే ఉన్నా కేవలం ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల ఈ పోలిషు వివాదం గురించిన అభిప్రాయభేదాలు అంతరించని ఈ పత్రిక హెచ్చరించింది.

సాన్‌ఫ్రాన్సిస్కో సభలో తటస్థ రాజ్యాలు

సాన్‌ఫ్రాంసిస్కో సభలో మిత్రరాజ్యాలు సమావేశమవుతాయి. గానీ స్వీడెను, స్పెయిను, స్విట్జర్లాండు, పోర్చుగల్లు, అయిర్లాండు దేశాలకు ప్రాతినిధ్యం లేదు. ఈరాజ్యాలకు అంతర్జాతీయ శాంతి ప్రతిష్ఠాపనతో సంబంధం ఉండడా? అనే ప్రశ్న ఏర్పడుతోంది. తటస్థరాజ్యాలనేవి కొన్ని ఉండడంచాలా అవసరం. అంతర్జాతీయ వ్యవహారాలలో తటస్థదేశాలకు తావున్నది.

స్విట్జర్లండు ప్రభుత్వాధికారి ఒకరు యిలా అన్నారు.

స్విట్జర్లండు ఎప్పుడూ అయిరోపా సంగ్రామాలలో తటస్థంగానే వుంటున్నది. పెద్దరాజ్యాల యుద్ధం చేస్తుంటే, "ఉద్ధతుల మధ్య పేదలకు ఉండతరమె" అన్నట్లుగా ఇటువంటి చిన్నరాజ్యాలు తటస్థంగా ఉండి యుద్ధానంతరం మంచిరోజులు వస్తే నలుగురితోబాలు పొమ్మంగా వ్యవహరించడానికి సహాయపడతాయి.

లక్ష్మీకాంతంహత్యకేసు

సెషన్సువిచారణ ప్రారంభమైంది

చెన్నపురి, ఏప్రిల్ 2: లక్ష్మీకాంతం హత్య కేసు సెషన్స విచారణ న్యా॥ మాక్‌కెర్‌గారి అధ్యక్షతన ఇవాళ ప్రారంభమైంది. ముద్దాయిలైన వడివేలు, నాగలింగం, త్యాగరాజ భాగవతర్, కృష్ణన్, శ్రీరాములునాయుడు ఆర్యవీర శేషన్, రాజాబాదర్, ఆత్మాగంలను వారు చేసిన కుట్ర, హత్య నేరాలను చదివి వినిపించగా తాము నిర్దోషులమని ముద్దాయిలు చెప్పుకున్నారు. తర్వాత 9 మంది జ్యూరీని పిలిచి ప్రమాణం తీసుకున్నారు.

హైకోర్టు గోడ మన్నుకోర్టు చుట్టూ పోలీసు బందోబస్తు బాగాచేశారు. కోర్టులోకి వెళ్లవలసిన వారికి మాత్రం పర్మిట్లు ఇచ్చారు. కోర్టుహాలు అడ్వొకేట్లతోనూ, పత్రికాప్రతినిధులతోనూ, ప్రేక్షకులతోనూ నిండి ఉన్నది. ప్రేక్షకులకు అడ్వొకేట్లకు మధ్య ముద్దాయిలకు స్థానమేర్పరచారు.

ఈ కేసులో బొంబై మాజీమంత్రి కె. ఎం. మున్షీగారు శ్రీరాములునాయుడు తరఫు వాదించటానికి హాజరయ్యారు. శ్రీరాములునాయుడు మరో అడ్వొకేటు శ్రీటి. ఎం. కస్తూరిగారు ముద్దాయిలకు సీట్లు ఇప్పించవలసిందని కోరగా కోర్టువారంగీకరించారు. అంతవరకు నిలబడి ఉన్న ముద్దాయిలు అప్పుడు లేచి నూనె కూర్చున్నారు. ముద్దాయిలు ఖుషీగా కనిపించారు. ఏరోజు విచారణ వివరాలు ప్రతులను ఆరోజు తమకు అందజెయ్యవలెననీ ముద్దాయిలు వార్డు తిండిని వారిచ్చు మధ్యాహ్నం తెచ్చుకొని వినవలెననీ గూడా కోరగా ఆలోచిస్తామన్నారు.

ప్రాసిక్యూషను కేసు

అడ్వొకేట్ జనరల్ శ్రీ పి. వి. రాజమన్నార్ గారు ప్రాసిక్యూషను కేసును ఆరంభిస్తూ ఇల్లా చెప్పారు: లక్ష్మీకాంతం ఒక పత్రికా రచయిత. సినిమా తారు అనే పత్రికను 44 జనవరి దాకా వేశాడు తర్వాత హిందూ నేషన్ అనే తమిళపత్రికకు సంపాదకుడయ్యాడు. అతని పత్రికలో భాగవతర్, కృష్ణన్, శ్రీరాములునాయుడు మున్నగువారి వర్తనాన్ని విమర్శిస్తూ వ్రాస్తూవచ్చాడు. అందువల్ల వారు ఇతనిపై పగపూనారు. వడివేలు, జానకిఅమ్మాళ్ అనే వాళ్లు పరుసువాకంలో ఒకయింట్లో ఉంటూ వచ్చారు. ఆయింటిని లక్ష్మీకాంతం కొన్నాడు. వాళ్లు లేవనంటే వాళ్లమీద పోలీసు కంప్లెయింటు దాఖలుచేశాడు. అందువల్ల వడివేలు విరోధం కలిగి ఉన్నాడు. అక్టోబరు 19 వ తేదీన వడివేలు మరికొందరు తనను పొడిచారనీ, లక్ష్మీకాంతం కంప్లెయింటు ఇచ్చాడు.

తర్వాత నవంబరు 8 వ తేదీన ఉదయం 10 గంటలకు లక్ష్మీకాంతం జనరల్ కాలిన్సురోడ్డు వెంట రిక్షాలో పోయినాడు. వడివేలు, నాగలింగం వెనకనుంచి వచ్చి కత్తులతో పొడిచి పారిపోయారు. అంతలో లక్ష్మీకాంతం పడిపోగా జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. కాని అతను 9 వ తేదీ ఉదయం గాయాలవల్ల చనిపోయాడు. ఈ హత్యజరిగిన రోజు పూర్వం వాల్టాక్సు థియేటరులో ఇతన్ని చంపటానికి కుట్ర జరిగింది. భాగవతర్, కృష్ణన్, శ్రీరాములు నాయుడు కలసి లక్ష్మీకాంతాన్ని చంపటానికి డబ్బు ఇచ్చారు. తమలపాకులు ఉప్పు ఇచ్చి ముద్దాయిల దగ్గర భాగవతర్, కృష్ణన్ ప్రమాణాలు తీసుకున్నారు. పోలీసువాళ్ల వల్ల ఇబ్బందిరాకుండా సి. ఐ. డి. ఆర్మగాన్ని ఆకట్టుకుని కాపలాఉంచారు. 8 ముద్దాయిలు కుట్రచేశారు. ఆ కుట్రరోజున కుట్రదారులలో ఒకడుగా ఉండిన జయానందం అప్రూవరు అయి ఈ విషయాలన్నీ చెప్పాడు. కమలనాథన్ అనే మరొకుట్రదారుడు దాన్ని బలపరిచాడు. దానిప్రకారం మన్నాడు 1, 2, ముద్దాయిలు హత్యచేశారు. 3, 4, 5, ముద్దాయిలు డబ్బుపెట్టారు. 6, 7, 8 ముద్దాయిలు సైహాయలు చూశారు.

తర్వాత హత్యప్రాంతం ప్లానువ్రాసిన కార్పొరేషను సర్వేయరు జంపనలక్ష్మణస్వామి ని ప్రాసిక్యూషను సాక్షిగా పరిశీలించారు శ్రీరాములునాయుడు అడ్వొకేటు కె ఎం, మున్షీగారు ప్లానులోని ఒక నల్లమన్నును చూపించి ఇదేమని అడగ్గా అక్కడ ఒకతప్పునంబరు వెయ్యగా దాన్ని తుడిచివేశామన్నారు. వడివేలు అడ్వొకేటు వి. టి. రంగస్వామి అయ్యంగారు అడగ్గా ఆ చోటును చూచినతర్వాతే ప్లానుతీశానన్నాడు తను మార్చి 29 తేదీ చూశానని, మామూలువిధి తప్ప, కొట్టివేయడం విధిగాని, కందప్పమొదలి విధిగాని, ముక్తుమొదలి విధిగాని, వెంకటాచలమొదలి విధిగాని, నెల్లు వెల్లడి విధిగాని సమ్మర్దంగా లేవన్నాడు. కందప్పవీధిలోని పసువులపాక ప్రహరీగోడ కొలిచానని రోడ్డుమొంచి దాని పొడవు నల్లు అడుగులు వున్నదనీ 7, 8 ముద్దాయిల అడ్వొకేటు సౌందరరాజ అయ్యంగారి ప్రశ్నలకు సాక్షి చెప్పాడు.

అంకటితో కోర్టువారు ఫలాహారాలకు లేచారు.

మళ్లీ మధ్యాహ్నం కోర్టువారు సమావేశమయ్యేలోపున హత్య జరిగిన స్థలానికి పోయి చూసి వచ్చారు.

ఈక్రింది న్యాయవాదులే యీ ముద్దాయిల తరఫు వాదిస్తున్నారు:

1 వ ముద్దాయి వడివేలుకు డి. బి. వి. టి. రంగస్వామి, ఎం. శ్రీనివాసగోపాలన్ సి. రామన్నగారలు రెండో ముద్దాయి నాగలింగంకు ఎ. ఎస్. వీరరాఘవన్, పి. రామనాథన్-గారలు, 3 వ ముద్దాయి త్యాగరాజభాగవతరుకు రోలండ్ బ్రాడెల్, వి. రాజగోపాలాచారి, ఆర్. రామన్న, పి. దీనదయాళు, టి. ఎ. రాజగోపాలన్ గారలు; 4 వ ముద్దాయి కృష్ణన్‌కు ఎస్. సోమసుందరం, గోవిందస్వామినాథన్, గోపీనాథ్, ఎ. సి. ముత్తన్న గారలు.

5 వ ముద్దాయి శ్రీరాములునాయుడుకు కె. ఎం. మున్షీ, టి. ఎం. కస్తూరి ఎ. రామస్వామి అయ్యర్, టి. ఎ. శ్రీనివాసన్, టి. ఆర్. సుబ్రహ్మణ్యం, గారలు, 6 వ ముద్దాయి ఆర్యవీరశేషన్ తరఫు వి. ఎస్. శ్యామరావు, వి, నాగరాజారావుగారలు, 7 వ ముద్దాయి రాజబాదర్‌కు బి. టి. సౌందరరాజ అయ్యంగార్, ఎస్. కృష్ణమూర్తి, కె. ఎం. తిణికావలంగారలు, 8 వ ముద్దాయి ఆర్మగానికి కె. బి టి. సౌందరరాజయ్యంగార్ పి పార్థసారథిగారలు

ప్రాసిక్యూషన్ తరఫు అడ్వొకేట్ జనరల్ పి. వి. రాజమన్నార్ క్రాస్ ప్రాసిక్యూటరు గోవింద మీనన్ సి. ఎ. వైద్యలింగం గారలు వాదిస్తున్నారు.

ప్రాసిక్యూషను తరఫు 39 రుసుము షీటులు ఈ న్నారు.

వ్యవసాయంభారం తగ్గాలంటే

పదికోట్లమంది పరిశ్రమలో పనిచేయాలి

సర్ జోగేంద్రసింగ్ ఉపన్యాసం

న్యూఢిల్లీ, మార్చి 31: దేశంలోపొంగాలమీద జనం ఒత్తిడి తగ్గించాలంటే ఇప్పుడు పరిశ్రమల్లో ఉన్న జనాన్ని 10 కోట్లయినా హెచ్చించాలని భారతప్రభుత్వ సభ్యుడు సర్ జోగేంద్రసింగు, భారతజానపద సంఘాధ్యక్షుడు శ్రీ యస్. జి. రంగాగారు చేసిన విందులో ఉపన్యసించారు. సుతారపు పద్ధతులవల్ల పదేళ్లలో పొలాల ఫలసాయం సగపడ పెంచవచ్చునీ ఇది అవసరమనీ సింగుగారు చెప్పారు. ఫలసాయానికి ప్రభుత్వం కనీసపుధరలు నిర్ణయించటం సంతోషమన్నారు.

భారతప్రభుత్వపు యుద్ధానంతర పథకాలవల్ల దేశం సమృద్ధిగా పెంపొందుతుందని ఆశిస్తూ ఏదొరతనం రాజ్యం ఏలుతున్నా వీటినిఅమలుపరచాలన్నారు. ముందు పరిశ్రమలు పెట్టండి ఆతరవాత వాటిని జాతిపరం చేసేసంగతి మోదించవచ్చన్నారు.

రైతులు దేశమంతటా సంఘాలు పెట్టుకొని వ్యవసాయపు చిక్కులు ప్రభుత్వానికి సరిగ్గా బోధపరచాలన్నారు.

వివిధ కిసాన్ సంస్థలు ఏలాటి పార్టీలపైనా అన్నీ ఒకచోట కలిసిరావాలనే దే జానపద సమాజ ఆలోచన అని యస్. జి. రంగాగారు చెప్పారు.

యుద్ధానంతర ప్రణాళిక ఏదైనా ముందుగా గ్రామవాసుల మేలుకూడా లన్నారు.

అఖిలభారతీయ షెడ్యూల్డు కాస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు రావుబహదూర్ శివరాజుగారు మాట్లాడుతూ ప్రతి ప్రాంతాన కొంత మేర తమ కులస్థులకు ప్రత్యేకించి ఇతరులతోపాటు వారికిన్నీ అన్ని సౌకర్యాలూ కల్పించాలన్నారు.

రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడితే-

అధికార్ల దుర్నడతను అరికట్ట వచ్చునట

అహమ్మద్‌నగర్, మార్చి 31: బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు మంత్రివర్గంలో స్వపక్షాల వ్యవహారమంత్రి గాపనిచేసిన ఎల్. ఎం. పటేల్ గారు ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి ఇలా తెలియజేశాడు: "రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు ఏర్పడినట్లయితే, అధికారుల లంచగొండితనాన్ని, దుర్నడతను అరికట్టి, కష్టాలను కొంతవరకు తొలగించవచ్చు. ఐతే, కేంద్రంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఆవశ్యకమనే విషయాన్ని కాంగ్రెసు విస్మరించలేదు ముఖ్యంగా యుద్ధసమయంలో వాస్తవమైన అధికారం వుంటేనేగాని కాంగ్రెసుగాని, ఇతర పక్షంగాని ప్రజాక్షేమాన్ని కాపాడలేరు"

అయ్యంగారి ప్రశ్నలకు సాక్షి చెప్పాడు.

అంకటితో కోర్టువారు ఫలాహారాలకు లేచారు.

మళ్లీ మధ్యాహ్నం కోర్టువారు సమావేశమయ్యేలోపున హత్య జరిగిన స్థలానికి పోయి చూసి వచ్చారు.

ఈక్రింది న్యాయవాదులే యీ ముద్దాయిల తరఫు వాదిస్తున్నారు:

1 వ ముద్దాయి వడివేలుకు డి. బి. వి. టి. రంగస్వామి, ఎం. శ్రీనివాసగోపాలన్ సి. రామన్నగారలు రెండో ముద్దాయి నాగలింగంకు ఎ. ఎస్. వీరరాఘవన్, పి. రామనాథన్-గారలు, 3 వ ముద్దాయి త్యాగరాజభాగవతరుకు రోలండ్ బ్రాడెల్, వి. రాజగోపాలాచారి, ఆర్. రామన్న, పి. దీనదయాళు, టి. ఎ. రాజగోపాలన్ గారలు; 4 వ ముద్దాయి కృష్ణన్‌కు ఎస్. సోమసుందరం, గోవిందస్వామినాథన్, గోపీనాథ్, ఎ. సి. ముత్తన్న గారలు.

5 వ ముద్దాయి శ్రీరాములునాయుడుకు కె. ఎం. మున్షీ, టి. ఎం. కస్తూరి ఎ. రామస్వామి అయ్యర్, టి. ఎ. శ్రీనివాసన్, టి. ఆర్. సుబ్

నోబెల్ బహుమతులు పొందినవారికి అమెరికాలో సన్మానం



ఇందులోని అయిదుగుర్లో నలుగురు అమెరికన్‌లు, ఒకరు డెన్మార్కు వారు.

వర్ధా విశేషాలు

[సేవాగ్రామ్ ప్రశాంతత—సత్యార్థప్రకాశిక—ఒంటెద్దు పార్వతీశంగారు— భార్య సర్వసంగ పరిత్యాగం—సంస్థానాల్లో పరిపాలన]

"ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి

న్యూఢిల్లీలో, సరిహద్దు రాష్ట్రాలలో రాజకీయమైన కుపానలు, గాలిదుమారాలు చెలరేగుతున్నవి. అది మిగతా రాష్ట్రాలకుకూడా పాకిపోతున్నట్లు కనిపిస్తున్నది. ఎక్కడ ఏతుపాను చెలరేగినప్పటికీ, సేవాగ్రామం వాతావరణం మాత్రం మహాప్రశాంతంగా వున్నదనే చెప్పవలసివస్తున్నది!

* * *

సరిహద్దు రాష్ట్రాలలో డాక్టర్ ఖాన్ సాహెబు మంత్రివర్గం ఏర్పాటు చేశాడు. అస్సాం రాష్ట్రం ఇక్కడికాక రాయబారిని సంగతి సందర్భాలన్నీ తెలియజేయడానికి మహాత్ముని వైఖరి తెలుసుకోడానికి పంపించింది. పార్లమెంటరీ వ్యవహారాలను తిరిగి నిర్వహించాలనే ఆదుర్దా సర్వత్రా కనిపిస్తున్నది. ఈ పరిస్థితులలో ఆశామాతలాగా వేవెల్ విమానంలో ఇంగ్లండు వెళ్లాడు. అమెరికమంత్రిఅవాకులుచవాకులు యథా ప్రకారంగా వుండనేవున్నవి. ఇటు భారతదేశములో భారతరాజధానిలో, అటు ఇంగ్లండులోవుండి ఇంత అలజడి జరుగుతున్నప్పటికీ, ఇక్కడమహాత్ముని ఆశ్రమ స్థానమైన సేవాగ్రామము మాత్రం అతి గంభీరమైన ప్రశాంతనాతావరణం ఆవరించింది!!

* * *

సేవాగ్రామ ప్రశాంతత ఎంతకాలంగా వ్యక్తంకాకపోతే, మరొక ఉదాహరణ చెప్తాను చూడండి.

ఇటీవల ఎవరో ఒకపెద్దమనిషివచ్చి ఆచార్య భన్సాలీని, 'అయ్యా యుద్ధం ఎలావుందంటారు?' అని ప్రశ్నించారు.

ఆచార్య భన్సాలీ అందుకు ఏమాత్రం తడుపుకోకుండా తన మామూలు ధోరణిలో "ఏ యుద్ధం?" అని ఎదురు ప్రశ్న వేశారు.

మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి విపరీతంగా జరుగుతున్న ఊహాగానంపట్ల సేవాగ్రామ్ వైఖరి తెలుసుకోడానికి ఆచార్య భన్సాలీ ఇచ్చిన సమాధానమే చాలనుకుంటాను.

* * *

ఇక్కడివర్గాలలో, బాగా విచారించి చూడాగా, సత్యార్థప్రకాశ విషయమై మహాత్ముడు సింధు ప్రధానికి ఒక లేఖ వ్రాసినట్లే భావపడుతున్నది.

